రూ.15 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని చిట్టయ్య పాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు ఇటీవల విద్యుత్తు స్తంభం పై నుండి పడిపోయి ప్రమాదంలో గాయపడిన గ్రామానికి చెందిన బుదిరెడ్డి మురళి అనే యువకుడు విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శ్రీ శివనూకంబిక మైక లైటింగ్ యూనియన్ (రాజాం జోన్ మరియు కుంద్రం జోన్) సభ్యులు మంగళవారం యువకుడిని పరామర్శించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ సభ్యులలో ఒకడైన మురళి త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఉండాలని కోరుకున్నారు.

బల్క్ డ్రగ్స్ పార్క్ ఉద్యమానికి సీపీఐ సంపూర్ణ మద్దతు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన్న దొరబాబు

విశాలాంధ్ర - నక్కపల్లి : బల్క్ డ్రగ్స్ రద్దు చేసే వరకు సిపిఐ పార్టీ మత్స్యకారులకు అండగా ఉంటుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన్న దొరబాబు అన్నారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం మంగళ వారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన్న దొరబాబు మాట్లాడుతూ మత్స్యకారులు చేస్తున్న ఈ న్యాయ పోరాటానికి సిపిఐ అండగా ఉంటుందని బల్క డ్రగ్స్ పేరిట మత్స్యకారల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని పచ్చటి పంట పొలాలను నాశనం చేయడం సరైన విధానం కాదని బల్క్ డ్రగ్స్ పార్క్ కారణంగా మత్స్యకారులకు సముద్రం దూరం అవుతుందని మత్స్యకారులు చాలా మంచి వాళ్ళని వాళ్ళు మంచితనంతో చెలగాటాల ఆడొద్దని బుధ వారం జిల్లా కలెక్టర్ రాజయ్యపేట రానున్నారని కలెక్టర్ కూడా మత్య కారులకు పట్ల సానుకూలంగా మాట్లాడాలని మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు జగ్గారావు, సన్యాసిరావు, జడ్పిటిసి కాసులమ్మ సిపిఐ జిల్లా సమితి సభ్యులు అర్జున్ బాబ్జీ మత్స్యకార నాయకులు మహేష్, స్వామి, సోము, నాగేష్, మాధవ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సదస్సును విజయవంతం చేయండి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి

విశాలాంధ్ర - రోలుగుంట : రోలుగుంట మండలం రత్నంపేటలో నిర్వహించిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ, ఈనెల 18న విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సామాజిక న్యాయం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి, ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రైవేటీకరణ వేగంగా పెరుగుతుండటంతో వెనుకబడిన వర్గాల ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో దళితులపై, మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు పార్లమెంట్ సభ్యులు రాధాకృష్ణన్, డీఎస్ఎస్ఎం జాతీయ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, జాతీయ నాయకులు సిహెచ్.నర్సింగరావు, సిఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

వీజె.పురంలో డి పట్టా ఎంజాయ్‌మెంట్ సర్వే గ్రామసభ

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగుల మండలం వీజే.పురం గ్రామంలో ఉర్లలోవ కొండమ్మ కొప్పుకొండమ్మ కొండ అడ్డుకొండల్లో మంజూరు చేసిన డీపట్టా రైతులు ఎంజాయ్ మెంట్ సర్వే గ్రామసభ నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్.రాజు గ్రామసభలో పాల్గన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూములకు పట్టాలిచ్చి వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకపోవడంతో రైతులకు ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు అందలేదని ఇవి వెబ్ ల్యాండ్‌లో చేర్చి ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి రాయితీ అందే విధంగా మేము చూసు కుంటామని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా గ్రామ సభలు పెట్టి సర్వే చేయించి అందరికీ సరైన న్యాయం చేస్తామన్నారు. ఫేక్ న్యూస్ లు నమ్మవద్దని అలాంటి వాటికి మీరు దూరంగా ఉండాలని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం, మాడుగుల తహసిల్దార్ కే.రమాదేవి, రావికమతం తహసిల్దార్ అంబేద్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాడుగుల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివాజీ, ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, కింతలి కోఆపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు, పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, సర్పంచ్ జయరాం, ఒమ్మలి సర్పంచ్ సుంకర సింహాచలంనాయుడు, పొంగలిపాక సర్పంచ్ నాయన సత్యనారాయణ, కింతలి ఎంపిటిసి మైచర్ల సన్యాసినాయుడు, మజ్జి బాబ్జి, మాజీ ఎంపీటీసీ బుజ్జురాజు, మజ్జి లక్ష్మణరావు, బుద్దాల రమణ, జెర్రిపోతుల సూర్యనారాయణ, వై.సత్యారావు పాల్గొన్నారు.

గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం

చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

విశాలాంధ్ర - చోడవరం : గూగుల్ రాకతో విశాఖలో సాంకేతిక (టెక్) విప్లవం రాబోతుందని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విశాఖ ఏఐ సిటీగా మారితే డిజిటల్ ఇండియాలో ఏపీ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవ వనరులు అందుబాటులో ఉండడంతో వలు టెక్ దిగ్గజాలు వస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు దూర దృష్టితో సుమారు 87,500 కోట్లతో సౌత్ ఏషియాలో అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను విశాఖలో నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి ఓ మైలు రాయి అని, దీని వలన సుమారు 5 లక్షల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐటీ రంగం అభివృద్ధితో రవాణా వ్యాపార రంగాలన్నీ వృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎం.పి.పి. జి.వి.సత్యనారాయణ (పెదబాబు) తదితరులు పాల్గొన్నారు.

వడ్డే శోభనాద్రీశ్వరరావుపై పోలీసులు చర్య సరికాదు

విశాలాంధ్ర - అనకాపల్లి : విజయనగరం జిల్లా అడ్డతీగలలో ప్రజలు శాంతియుతంగా గడిచిన 113 రోజులుగా జిందాల్ కు వ్యతిరేకంగా బాధిత రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి వెళ్ళిన ఎస్ కెఎం రాష్ట్ర కన్వీనర్, వ్యవసాయశాఖ మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు పట్ల పోలీసులు ప్రవర్తనాతీరు చాలా హేయమైనదని ఆంధ్రప్రదేశ్ రైతు స్వరాజ్య వేదిక కో కన్వీనర్ బాలు గాడి ఖండించారు.జిందాల్ బాధిత రైతులు చేస్తున్న శాంతియుత పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు విజయనగరం జిల్లా అడ్డతీగల వెళ్ళిన వడ్డే శోభనాద్రీశ్వరరావు ని రైతుల దీక్షా శిబిరం దగ్గరకు వెళ్ళనీయకుండా నడిరోడ్డుపై 83ఏళ్ల వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తిని గంటలపాటు అడ్డగించి తీవ్రంగా ఇబ్బంది పెట్టడాన్ని రైతు స్వరాజ్య వేదిక ఖండిస్తుంది. పోలీసుల వైఖరి తీవ్ర అక్షేపనీయంగా ఉందని, ప్రజల చేస్తున్న శాంతియుత దీక్షలను కూడా చూడకుండా అత్యంత క్రూరంగా వ్యవహరిస్తుందని, ఇలాంటి తీరును మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో ఉన్న విషయం మరచిపోయి పోలీస్ రాజ్యం నడుపుతున్న తీరును ప్రభుత్వం మానుకోవాలని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఇలాంటి దమన చర్యలను బుద్ధిజీవులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని రైతు స్వరాజ్య వేదిక పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన అక్రమ భూ సేకరణకు వ్యతిరేకంగా నక్కపల్లి, కరేడు, అడ్డతీగల, పాడేరు, రంపచోడవరం మొదలగు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా తిరుగుబాటులు ఎక్కడికక్కడ చేపడుతుంటే ప్రభుత్వం మాత్రం పోలీసులు ద్వారా అణచివేద్దామని చూస్తుంది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రమూ తగదు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి వడ్డే శోభనాద్రీశ్వరరావు కి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, ప్రజలు చేస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమాలపై స్పందించి అక్రమ భూ సేకరణలను ఆపాలని బాలు గాడి ప్రకటన విడుదల చేశారు.

సీజేఐ గవాయ్‌పై దాడికి సీఐటీయు నిరసన

విశాలాంధ్ర - పరవాడ : భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బీఆర్ గవాయ్ పై మతోన్మాద న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి అత్యంత హేయ నీయమని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్య నారాయణ అన్నారు. మంగళవారం లంకెలపాలెం కూడలి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ సీజేపై దాడికి పాల్పడ్డ ఉన్మాదిని దేశద్రోహిగా పరిగణించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తూ పబ్బం గడుపుతోందని, మతోన్మాదుల ప్రభావంతోనే రాకేష్ లాంటి వాళు పెట్రేగిపోతున్నారని పేర్కొన్నారు. దళితులు, గిరిజనులు మైనార్టీలపై ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేయడంతో పాటు వారి హక్కులను కూడా హరిస్తోందని అన్నారు. దేశాన్ని సనాతన ధర్మం పేరుతో మతోన్మాదులు నాశనం చేస్తున్నారని, ఈ దుర్మార్గాలని ఎదిరిస్తున్న వాళ్లపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇది రాజ్యాంగంపై దాడిగానే పరిగణిస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని అనేకమార్లు ప్రకటించారను అందులో భాగంగానే సిజెఐపై దాడి జరిగిందని అన్నారు. మతోన్మాదులకు గట్టిగా బుద్ధి చెప్పాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వెంకట్రావు, పెంటారావు, రమణ, సత్తిబాబు, సూరిబాబు, అప్పారావు పాల్గొన్నారు.

ఎన్నికలు విధులపై బిఎల్ఓలకు శిక్షణ

విశాలాంధ్ర - సబ్బవరం : రానున్న ఎన్నికలలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ అర్జున్ రావు పేర్కొన్నారు.మండలంలోని స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్ నమోదు, ఓటర్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించామన్నారు. ఓటర్ల నమోదుకు ఫారమ్-6 దరఖాస్తును 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికిఓటర్లు మారితే ఆయా ఓటర్లను కూడా పారం-7 దరఖాస్తును నింపి అధికారులకు అందజేస్తే ఆయా ఓటర్ల ను తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే ఓటర్ల జాబితాలో పేర్లు మార్పులు గాని, చేర్పులు గాని, తప్పులు పడిన సరి చేయడం గాని జరుగుతుందన్నారు. దీని కోసం పారం-8 ను నింపి అందజేయాలన్నారు. దీనిపై ప్రతి బూత్ లో ఆయా బూత్ లెవెల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శివ, ఎన్నికల విఆర్వో జాన్ఎ,న్నికల ఆపరేటర్ ఓ. సుధారాణి పలువురు విఆర్వోలు పాల్గొన్నారు.

డైట్ ప్రొఫెసర్‌కు డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర - అనకాపల్లి : స్థానిక దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - అటానమస్ కళాశాలకి చెందిన ప్రొఫెసర్ డా. వి.వెంకట ఫణిబాబు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 అందుకున్నారు. డైట్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డా. వి. వెంకట ఫణి బాబు డీన్ అకాడెమిక్స్ గా భాద్యతలు నిర్వహిస్తున్నారు.సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ ఈ కార్యక్రమాన్ని విజయ వాడలోని హెూటల్ మినర్వా గ్రాండ్‌లో నిర్వహించింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మరియు పలు దేశాల నుండి సుమారు

2000 మంది ప్రొఫెసర్లు పాల్గొన్నారు. అభ్యర్థులలో ఫైనలిస్టులుగా ఎంపికైన వారిలో డా. వి. వెంకట ఫణి బాబు మొదటి స్థానం సాధించి ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును భారత ప్రభుత్వ ఏఐ సిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, విద్యామంత్రిత్వ శాఖ అనువంది ఏఐ సిఇఓ డా. బుద్ధా చంద్ర శేఖర్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కరరావు నుండి అందుకున్నారు. ఈ విశిష్ట విజయంపై దాడి విద్యాసంస్థల ఛైర్మన్ దాడి రత్నాకర్ డా. ఫణి బాబు ని హృదయపూర్వకంగా అభినందిస్తూ తమ కళాశాల ఆచార్యులకు అంతజాతీయ గుర్తింపు లభించడం ఎంతో గర్వ కారణమని ఇది కళాశాలలో పాటిస్తున్న ప్రమాణాలకు ప్రతీక అని తెలియజేసారు. అలాగే ప్రిన్సిపాల్ డా. ఆర్.వైకుంఠరావు, డైట్ ప్రధాన మండలి సభ్యులు, అధ్యాపక బృందం కలిసి ఆయనకు తమ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

నాగులాపల్లి సచివాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో నాగులాపల్లి గ్రామంలో యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆదేశాలతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలు మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో పొలమరశెట్టి నాగు, భీమిశెట్టి వెంకట సత్య నారాయణ, గ్రామ ఉప సర్పంచ్ గోసాల గోవింద్, స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, కొణతాల రమేష్, పంచాయతీ వార్డు మెంబర్లు మళ్ల కోటి, రాపేటి శ్రీను, ఆర్ఆర్ నాయుడు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - సబ్బవరం : స్టాక్ మార్కెట్లో పెట్టుబడులపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి శంకర్ అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో మంగళవారం వాణిజ్యా శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన “యువకులం ఆర్థిక విద్య (ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్) కార్యశాల (వర్క్ షాప్)కు మంచి ఆదరణ లభించింది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ శిక్షకులు ఎం. శ్రీను విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు వీటికి సంబంధించిన పుస్తకాలను అంద జేసారు. కోటక్ సెక్యూరిటీస్ సంస్థ సీఎస్ ర్ నిధు లతో ఈ కార్యక్రమాఖ చేపట్టారు. ఈ సంద ర్భం గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. శంకర్ మాట్లా డు తూ -“ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులపై విద్యా ర్థులు అవగాహన కలిగి, జాగరూకతతో వ్యవహరి బాలని” సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ ఎస్.సత్యనారాయణ, వాణిజ్య విభాగాధిపతి ఎం.గోవిందరావు, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వి. రజని, అధ్యాపకులు గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - నాతవరం : మంగళవారం ఉదయం నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై .తారకేశ్వరరావు మండలంలోని చమ్మ చింత జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, అదే సమయంలో 2 మోటారు వాహనాలపై నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి వెనక్కి తిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. అంతట అప్రమత్తమైన నాతవరం పోలీ సులు వారిని పట్టుకొని ప్రశ్నించగా వారి వద్ద లిక్విడ్ గంజాయి లక్ష రూపాయలు విలువ చేసేది, లూజ్ గంజాయి ఐదు కేజీలు, రెండు మోటార్ బైకులు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేయ డం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిందితులు ఏజెన్సీ ప్రాంతం సమ్మగిరి చిట్టింపాడు మీదుగా మైదాన ప్రాంతమైన జోగం పేట తాండవ కత్తిపూడి మీదగా ప్రయాణిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వారు వద్ద నుండి సుమారు 5 లక్షల విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం జరిగిందని అన్నారు.

జిల్లాలో స్కూల్స్, కాలేజీలలో కనీస సౌకర్యాలు కరువు

తక్షణమే విద్యాశాఖ స్పందించాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - అనకాపల్లి : అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వియ్యపు రాజు మంగళ వారం జిల్లాలో పలు కళాశాలలు, స్కూల్స్ ను పర్యవేక్షణ చేసిన సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అనేక విద్య సంస్థలలో బాత్రూమ్స్ కొరతతో విద్యార్థిని, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు కనీసం అటువైపు తొంగు చూసి పరివేక్షణ చేసిన పాపాన్ని పోలేదని జిల్లాలో అనేక కళాశాలలో, స్కూల్స్ లో కనీస సౌకర్యాలు లేవని మండపడ్డారు. పల్లెటూర్లలో అయితే కొన్ని స్కూళ్లలో ఇళ్లల్లో, షెడ్లలో స్కూల్స్ ను నడుపుతూ విద్యార్థులను ప్రమాదాలకు గురి చేసే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన చెందారు. ఈ మధ్యకాలంలో రెండు పేర్ల మీద నడిచే విద్యా సంస్థలు ఉండేదని అలాంటి విద్యాసంస్థలపై, కళాశాలపై, చర్యలు తీసుకోవాలని ఇలాంటి విద్యాసంస్థలు, కళాశాలలను ప్రోత్సహిస్తే విద్యార్థుల జీవితం నాశనం అవుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు

కలలు కనండి.. వాటిని సహకారం చేసుకోండి

మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ : కలలు కనండి వాటిని సహకారం చేసుకోవడమే కాకుండా కళాశాల ప్రాగణం రాగ్గింగ్ రహితంగా సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు సోదరభావంతో మెలగాలని మాజీ మంత్రి ,అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. అవంతి కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ విద్యారంభోత్సవ, ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని నర్సీపట్నం స్టార్ హెూమ్స్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్, అకాడమిక్ ప్లానింగ్ జె.యన్.టి.యు ప్రొఫెసర్ కె. చంద్ర భూషణ్‌రావు, 13వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ నీరజ్ కుమార్, సిస్టర్ శృతి, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా.సిమోహన్‌రావు హాజరయ్యారు. మాజీ మంత్రి ,అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి కొత్త ఆవిష్కరణలు చేసినపుడే మనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజయాలు సాధించడానికి కావలసినవి సౌకర్యాలు అడ్డంకి కాదని దృడ సంకల్పంతో కష్టపడి పనిచేస్తే విజయాలు మనవేంటే ఉంటాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి మోహన్ మాట్లాడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలు క్రితం గ్రామీణ ప్రాంతంలో స్థాపించి గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు బి.టెక్, ఎమ్.టెక్ వంటి టెక్నికల్ కోర్సులతో పాటు ఎమ్.బి. ఎ., ఎమ్.సి.ఎ. వంటి ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశ పెట్టి, ఎన్.బి.ఎ, నాక్ వంటి విద్య ప్రామాణిక సంస్థలతో ఉత్తమ రేటింగ్ సాధించి 2023 లో కళాశాలకు 10 సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి హెూదా సంపాదించిందిన కళాశాల యొక్క దిన దినాభివృద్ధిని వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించిన ఆటోలపై చర్యలు

విశాలాంధ్ర - అనకాపల్లి : పరిమితికి మించి ఆటోలలో విద్యార్థులను ఎక్కించే ఆటో డ్రైవర్ల పై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ హెచ్చరించారు. మంగళవారం శారదా బ్రిడ్జ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వ హించారు. తనిఖీల సమయంలో రెండు ఆటోలు పరిమితికి మించి స్కూల్ విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా ఆపి పరిశీలించగా ఒక ఆటోలో 11 మంది విద్యార్థులు, రెండో ఆటోలో 13 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు బి ఎన్ ఎస్ సెక్షన్ 125 ప్రకారం రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. అదే విధంగా, జిల్లా ఎస్పీ సూచనల మేరకు సంబంధిత ఆటో డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేయుటకు ఆర్టీఓ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్లక్ష్యాలకు భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు హెచ్చరించినట్లు సీఐ తెలిపారు.

చింతలపూడి పంచాయితీ గ్రామస్తులకు తాత్కాలిక రేషన్ డిపో

విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో చింతలపూడి పంచాయతీకి ప్రత్యేక రేషన్ స్టాక్ పాయింట్ మంజూరు చేస్తు అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాలు జారి చేసారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మండల కార్యదర్శి బి.టి.దోర పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడారు దశాబ్దల కాలం నుండి చింతలపూడి పంచాయతీకి రేషన్ డిపో లేక 12 గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ తామరబ్బ పంచాయతీలో ముకుందపురం గ్రామం వచ్చి రేషన్ తెచ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజనులు పోరాట ఫలితంగా దేవరాపల్లి తహశీల్దార్ సియస్ డి టి సిపార్సులు మేరకు ఆర్‌డిఓ చింతలపూడి పంచాయతీలో తాత్కాలికంగా రేషన్ స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి గిరిజనులకు రేషన్ సరుకులు అందించాలని ఆదేశాలు జారి చేయడం అభినందనీయమైన విషయమని అయితే పర్మినెంటుగా డిలర్ సిప్పును ఎర్పాటు చేసి ప్రజా పంపిణీ ద్వారా వచ్చే అన్నిరకాల రేషన్ సరుకులు గిరిజన ప్రజలకు అందించాలని అంత వరకు రేషన్ స్టాక్ పాయింట్ కు ఆర్ డి ఓ ఇచ్చిన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. రేషన్ స్టాక్ పాయింట్ ఏర్పాటుకు సహకరించిన అధికారులకు చింతలపూడి గిరిజన ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర - మునగపాక : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంస్థల విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుండి కార్మికులు చేసే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో వెంకటా పురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే క్యాడర్, ఒకే వేతనం ఇవ్వాలన్నారు. 22 పిఆర్సి ఏరియాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ లో పనిచేస్తున్న నాన్ రెగ్యులర్ ఉద్యోగులను అందర్నీ అన్లిమిటెడ్ వైద్య సౌకర్యం కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పథకం రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలన్నారు.జేఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులందరికీ ఏపీ ఎస్‌సిబి సర్వీస్ రూల్స్ ను వర్తింప చేయాలన్నారు.ప్రమోషన్ ఇవ్వాలన్నారు.రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ డిఏ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీ వేయాలన్నారు. జన్ కో, ట్రాన్స్ కో, డిస్కంలో ప్రైవేటీకరణ విధానాలను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సుందరపు రామన్న దొర, కర్రి భాను,మద్దాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో కూటమి నాయకులు సంబరాలు

విశాలాంధ్ర - వి.మాడుగుల : విశాఖ పట్నంలో ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడానికి 15 బిలియన్ డాలర్ల గూగుల్‌తో రాష్ట్రం ఒప్పందం చేసుకున్న సంద ర్భంగా మాడుగుల తెలుగు దేశం మండలం పార్టీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పుప్పాల రమేష్, పుప్పాల లక్ష్మీనారాయణబాబు, లెక్కల కాసుబాబు, మరువాడ ఈశ్వరరావు, పైడినాయుడు, జనసేన నాయకులు రొబ్బా మహేష్, గల్లా గణేష్, బీజేపీ నాయకులు మండల సతీష్, పుట్టా, నానాజీ, కోడా వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.